# యోబు 29వ అధ్యాయము

1 యోబు ఇంకొకసారి ఉపమానరీతిగా ఇట్లనెను-
2 పూర్వకాలమున నున్నట్లు నేనున్నయెడల ఎంతో మేలు. దేవుడు నన్ను కాపాడుచుండిన దినములలో
ఉన్నట్లు నేనున్న యెడల ఎంతో మేలు
3 అప్పుడు ఆయన దీపము నా తలకుపైగా ప్రకాశించెను. ఆయన తేజమువలన నేను చీకటిలో
తిరుగులాడుచుంటిని
4 నా పరిపక్వదినములలో ఉండినట్లు నేనుండిన యెడల ఎంతో మేలు. అప్పుడు దేవుని రహస్యము నా
గుడారమునకు పైగా నుండెను.
5 సర్వశక్తుడు ఇంకను నాకు తోడైయుండెను. నా పిల్లలు నా చుట్టునుండిరి
6 నేను పెట్టిన అడుగెల్ల నేతిలోపడెను బండనుండి నా నిమిత్తము నూనె ప్రవాహముగా పారెను.
7 పట్టణపు గుమ్మమునకు నేను వెళినప్పుడు రాజవీధిలో నా పీఠము సిద్ధపరచుకొనినప్పుడు
8 యౌవనులు నన్ను చూచి దాగుకొనిరి ముసలివారు లేచి నిలువబడిరి.
9 అధికారులు మాటలాడుట మాని నోటిమీద చెయ్యి వేసికొనిరి.
10 ప్రధానులు మాటలాడక ఊరకొనిరి. వారి నాలుక వారి అంగిలికి అంటుకొనెను.
11 నా సంగతి చెవినిబడిన ప్రతివాడు నన్ను అదృష్టవంతునిగా ఎంచెను నేను కంటబడిన ప్రతివాడు
నన్నుగూర్చి సాక్ష్యమిచ్చెను.
12 ఏలయనగా మొఱపెట్టిన దీనులను తండ్రిలేనివారిని సహాయములేనివారిని నేను విడిపించితిని.
13 నశించుటకు సిద్ధమైయున్నవారి దీవెన నామీదికి వచ్చెను విధవరాండ్ర హృదయమును సంతోషపెట్టితిని
14 నేను నీతిని వస్త్రముగా ధరించుకొనియుంటిని గనుక అది నన్ను ధరించెను నా న్యాయప్రవర్తన నాకు
వస్త్రమును పాగాయు ఆయెను.
15 గ్రుడ్డివారికి నేను కన్నులైతిని కుంటివారికి పాదములైతిని
16 దరిద్రులకు తండ్రిగా ఉంటిని ఎరుగనివారి వ్యాజ్యెమును నేను శ్రద్ధగా విచారించితిని.
17 దుర్మార్గుల దవడపళ్లను ఊడగొట్టితిని.వారి పళ్లలోనుండి దోపుడుసొమ్మును లాగివేసితిని.
18 అప్పుడు నేనిట్లనుకొంటిని-నా గూటియొద్దనే నేను చచ్చెదను హంసవలె నేను దీర్ఘాయువు
గలవాడనవుదును.
19 నా వేళ్లచుట్టు నీళ్లు వ్యాపించును మంచు నా కొమ్మలమీద నిలుచును.
20 నాకు ఎడతెగని ఘనత కలుగును నా చేతిలో నా విల్లు ఎప్పటికిని బలముగానుండును.
21 మనుష్యులు నాకు చెవియొగ్గి నా కొరకు కాచుకొనిరి నా ఆలోచన వినవలెనని మౌనముగా ఉండిరి.

22 నేను మాటలాడిన తరువాత వారు మారు మాట పలుకకుండిరి. గుత్తులు గుత్తులుగా నా మాటలు
వారిమీద పడెను.
23 వర్షముకొరకు కనిపెట్టునట్లు వారు నాకొరకు కనిపెట్టుకొనిరికడవరి వానకొరకైనట్లు వారు వెడల్పుగా
నోరు తెరచుకొనిరి.
24 వారు ఆశారహితులై యుండగా వారిని దయగా చూచి చిరునవ్వు నవ్వితిని నా ముఖప్రకాశము లేకుండ
వారేమియు చేయరైరి.
25 నేను వారికి పెద్దనై కూర్చుండి వారికి మార్గములను ఏర్పరచితిని. సేనలో రాజువలెను
దుఃఖించువారిని ఓదార్చువానివలెను నేనుంటిని.

# Job 29

1 Moreover Job continued his parable, and said,

2 Oh that I were as in months past, as in the days when God preserved me;

3 When his candle shined upon my head, and when by his light I walked through darkness;

4 As I was in the days of my youth, when the secret of God was upon my tabernacle;

5 When the Almighty was yet with me, when my children were about me;

6 When I washed my steps with butter, and the rock poured me out rivers of oil;

7 When I went out to the gate through the city, when I prepared my seat in the street!

8 The young men saw me, and hid themselves: and the aged arose, and stood up.

9 The princes refrained talking, and laid their hand on their mouth.

10 The nobles held their peace, and their tongue cleaved to the roof of their mouth.

11 When the ear heard me, then it blessed me; and when the eye saw me, it gave witness to me:

12 Because I delivered the poor that cried, and the fatherless, and him that had none to help him.

13 The blessing of him that was ready to perish came upon me: and I caused the widow’s heart to sing for joy.

14 I put on righteousness, and it clothed me: my judgment was as a robe and a diadem.

15 I was eyes to the blind, and feet was I to the lame.

16I was a father to the poor: and the cause which I knew not I searched out.

17And I brake the jaws of the wicked, and plucked the spoil out of his teeth.

18Then I said, I shall die in my nest, and I shall multiply my days as the sand.

19My root was spread out by the waters, and the dew lay all night upon my branch.

20My glory was fresh in me, and my bow was renewed in my hand.

21Unto me men gave ear, and waited, and kept silence at my counsel.

22After my words they spake not again; and my speech dropped upon them.

23And they waited for me as for the rain; and they opened their mouth wide as for the latter rain.

24If I laughed on them, they believed it not; and the light of my countenance they cast not down.

25I chose out their way, and sat chief, and dwelt as a king in the army, as one that comforteth the
mourners.